
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
సోమవారం 10 నవంబరు 2025





ఉట్నూర్‌లోని ఐటీడీఏ పీఎంఆర్‌సీ సమావేశ మందిరం



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

మొక్కజొన్న, సోయాబీన్ పంటలు మద్దతు ధరతోనే కొనుగోలు

మావల, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): జిల్లా రైతుల కోసం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, సోయాబీన్ పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్టు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఆదిలాబాద్, భీంపూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, నార్నూర్ ప్రాంతాల్లో ప్రారంభించగా, సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు ఆదిలాబాద్, జైనథ్, బేల, భీంపూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటలను శుభ్రపరచి, తేమశాతం మొక్కజొన్నకు 14 శాతం, సోయాబీన్‌కు 12 శాతం మించకుండా ఎండలో ఆరబెట్టి, గ్రామాలవారీగా కేటాయించిన తేదీల్లో సంబంధిత కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను మించిన పంటను కొనుగోలు చేయబడదని స్పష్టం చేశారు. రైతులు తమ పంట నాణ్యతపై అనుమానం ఉంటే ముందుగా కొంత నమూనా తీసుకెళ్లి సంబంధిత మార్కెట్ యార్డులో పరీక్షించుకోవచ్చని, ప్రమాణాలు సరిపోతేనే పంటను తీసుకురావాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాల వివరాలు, సందేహాల నివృత్తి కోసం రైతులు ఫోన్ నెం. 6300001597 ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పత్తికి గులాబీ పురుగు తెగులు

తాంసి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): అప్పుడే గులాబీ పురుగు తెగులు వ్యాపించింది. ఈ సంవత్సరం జూన్ 12వ తేదీ నుంచి రైతులు విత్తనాలు నాటారు. అసలే ఈ యేడు ఆశించిన దిగుబడులు లేవు. కానీ అప్పుడే గులాబీ రంగు ప్రవేశించడంతో రైతుల్లో గుబులు మొదలైంది. ప్రస్తుతం పత్తి పంట పూర్తిగా ఎండి పోయింది. కనీస దిగుబడి ఎకరానికి మూడు క్వింటాలు కూడా వచ్చే ప్రసక్తి లేదు. అసలే దిగుబడులు రాక తీవ్ర ఆందోళనకు గురవుతున్న అన్నదాతలకు గులాబి రంగు పురుగు మరింత కుదిపేస్తుంది. వాస్తవానికి ప్రతీ సంవత్సరం ఈ గులాబీ రంగు పురుగు పత్తి చివరి దశలో ప్రవేశించేది. కానీ ఈ సంవత్సరం అప్పుడే వ్యాపిస్తుండటంతో రానున్న రోజుల్లో పంటకు ఇంక ఎలాంటి తెగుళ్ల వ్యాపిస్తాయో? నని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు గులాబీ రంగు నివారణకు చేపట్టే ఉపాయాలను తెలపాలని రైతులు ఈ సందర్భంగా కోరుతున్నారు.



పత్తి పూతతో ప్రవేశించిన గులాబీ పురుగు



రహదారిపై మట్టి పోయించి చదును చేయిస్తున్న ఎస్సై

రహదారిపై గుంతల పూడ్చివేత

ఇంద్రవెల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రధాన రహదారి నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. మెండపల్లి చౌరస్తా వద్ద ఈ రహదారిపై పెద్ద గోతులు ఏర్పడి తరుచూ ప్రమాదాలకు నిలయంగా మారింది. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులు గమనించిన ఎస్సై ఇ.సాయన్న తన సొంత ఖర్చులతో ఆదివారం రహదారిపై ఉన్న గుంతల్లో ఐదు ట్రాక్టర్లతో మట్టి పోయించి చదును చేయించారు. దీంతో వాహనాల రాకపోకలు సజావుగా సాగుతున్నాయి. రహదారిపై ఏర్పడిన గుంతల్లో మట్టిపోయించిన ఎస్సై ఇ.సాయన్నను ప్రయాణికులు, స్థానికులు అభినందించారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

తాంసి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం సాయంత్రం ప్రాంతంలో అంతర్ రాష్ట్ర రహదారిపై తాంసి పోలీసుల బృందం ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనదారునికి సంబంధించిన పత్రాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై జీవన్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి అనుమతి లేని సరుకులను రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనం నడిపే ప్రతీ వ్యక్తికి సంబంధిత పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ప్రతీ వాహనానికి నంబర్ లేకపోతే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఉత్తమ్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



అంతర్ రాష్ట్ర రహదారిపై తనిఖీ చేస్తున్న పోలీసులు



● అధ్వానంగా ఉన్న లోలెవల్ వంతెనలు (ఇన్‌సెట్‌లో వంకతుమ్మ వాగుపై వంతెన లేక ప్రవహిస్తున్న నీటిలో నుంచి నడిచి వెళ్తున్న గిరిజనులు

- ఆరేళ్లు గడుస్తున్నా.. ఆ ఊసేలేదు
- అయినా.. ముందుకు రాని ఐటీడీఏ పాలకులు
- మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎన్నెన్నో సమస్యలు
- వర్షాకాలం సీజన్‌లో బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్
- రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులతో అడ్డంకులు
- మంచినీటి పథకాలు అంతంతే..
- ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత వాసులకు తప్పని తిప్పలు

పాలకవర్గ సమావేశం.. పాలకులకు పట్టదా?

ఉట్నూర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర అభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) పాలక వర్గ సమావేశాలు నిర్వహించడానికి పాలకులు ఏమాత్రం ముందుకు రావడం లేదు. ఫలితంగా ఆరేళ్లుగా ఉమ్మడి జిల్లాలో ఎన్నో సమస్యలు ఏర్పడి గిరిజన ప్రాంతాల ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమస్యలతో కొట్టుమిట్టాడిన గిరిజన ప్రజల సమస్యలు.. నేటికీ ఎక్కడివి అక్కడే ఉన్నాయి. ప్రతీ మూడు నెలలకు ఓసారి ఐటీడీఏ పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసి గిరిజన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం సవివరంగా చర్చించి గిరిజన అభివృద్ధి కోసం దిశా నిర్దేశం చూయించాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదు. గతంలో పదేళ్ల కాలంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కసారి పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఐటీడీఏ పాలకవర్గ సమావేశం ఊసెత్తడం లేదని గిరిజన ప్రాంతాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆరేళ్లు గడిచిపోతున్నా..

ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఉట్నూర్ కేంద్రంగా ఐటీడీఏను ఏర్పాటు చేసింది. 1981 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లిలో జరిగిన పోలీసు కాల్పుల అనంతరం జిల్లాకేంద్రంలో ఉన్న ఐటీడీఏ కార్యాలయాన్ని ఉట్నూర్‌కు తరలించారు. ఐఏఎస్ అధికారిని ప్రాజెక్టు అధికారిగా ఏర్పాటు చేసి 29 శాఖల ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ద్వారా గిరిజనుల సంక్షేమం అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రారంభించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, చిన్న తరహా నీటిపారుదల శాఖ పథకాలు, గిరిజనులకు ప్రత్యామ్నాయ ఆదాయం కల్పించే పథకాలు, ఏటా కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ.. గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేసేవారు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించాక ఉమ్మడి జిల్లాను నాలుగు జిల్లాలుగా విభజించడంతో గిరిజనులకు ఐటీడీఏ సేవలు అంతంత మాత్రం అవుతున్నాయని ఆయా జిల్లాల ప్రజలు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 2019 అక్టోబరు 30న ఐటీడీఏ పాలకవర్గ సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరై ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం దృష్టికి తెచ్చారు. షరా మాములుగా అధికారంలో ఉన్న మంత్రులు, శాసన సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఐటీడీఏలో ఉన్న పలు శాఖలు మాయం కావడంతో గిరిజనులకు ఆయా శాఖల సేవలు అంతంత మాత్రం అవుతున్నాయి.

గిరిజన ప్రాంతాల్లో ఎన్నో సమస్యలు

ఐటీడీఏ ద్వారా అమలు చేస్తున్న పథకాలకు అంతంత మాత్రమే నిధులు అందుతుండడంతో గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. ఫలితంగా ఉమ్మడి జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో ఎన్నో సమస్యలు ఏర్పడి గిరిజనులు

(తరువాయి 6వ పేజీలో.....)

వర్షాకాలంలో ఇబ్బందులు తప్పవు

: రాంబాయి, గిరిజన మహిళ, వంకతుమ్మ



ప్రతియేటా వంకతుమ్మ వాగుపై వంతెన లేకపోవడంతో ప్రాణాలకు తెగించి వాగు ప్రవాహాన్ని దాటి ఉట్నూర్ ప్రాంతానికి చేరుకుంటున్నాం. అత్యవసర వైద్య సేవలు సైతం నాలుగు నెలల పాటు అందడం లేదు. ప్రభుత్వం వంతెనలు నిర్మిస్తే ఈ ప్రాంతంలో ఉన్న నాలుగు గ్రామాల ప్రజల కష్టాలు తీరుతాయి.

ఎప్పటికప్పుడు గిరిజనుల సమస్యలు చర్చించి పరిష్కరించాలి

: మేస్రం దుర్గు పటేల్, రాయి సెంటర్, జిల్లా అధ్యక్షుడు



ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ఐటీడీఏ పాలక వర్గ సమావేశం ఏర్పాటు చేసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కరించాలి. ప్రతీ మూడు నెలలకు ఓసారి పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయాలన్న నిబంధన ఉన్నప్పటికీ.. ప్రజాప్రతినిధులకు తీరిక లేక పోవడంతో అధికారులు సమావేశాలు నిర్వహించడం లేదు. ఇప్పటికైనా పాలక వర్గ సమావేశాలు నిర్వహిస్తూ ఉమ్మడి జిల్లాలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి రోడ్లు, వంతెనలు నిర్మించడానికి అటవీ శాఖ అనుమతులు తెప్పించి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత

వలస వచ్చిన లంబాడాలను..
ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

- తుడుందెబ్బ నాయకుల డిమాండ్

నార్నూర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ ప్రజలకు అన్యాయం చేస్తూ తమ ఉద్యోగాలను తీసుకుంటున్న వలస వచ్చిన లంబాడాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందుర్ దాదిరావు అన్నారు. ఆదివారం గాదిగూడ మండలంలో ఆకస్మిక పర్యటన చేస్తూ ధర్మ యుద్ధ సభ వాల్ పోస్టర్లను కొమురం భీం చౌక్ దగ్గర సంఘ నాయకులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్నూర్‌లో జరిగే ఆదివాసుల ధర్మ యుద్ధ సభకు ప్రాంతవాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 1976 ఎమర్జెన్సీ పీరియడ్‌లో చట్టబద్ధత లేకుండా లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. 30ఏళ్ల నుంచి చేస్తున్న పోరాటాలకు ప్రభుత్వాలు స్పందించకపోవడం అనేది విడ్డూరమని ఆరోపించారు. దొడ్డిదారిగా వచ్చిన లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించే వరకు తమ ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సంతోష్, గాదిగూడ తుడుందెబ్బ మండల అధ్యక్షుడు చంద్రహరి, కడప జాకు నటరాజ్, మడావి యశ్వంత్ పాల్గొన్నారు.

ఉట్నూర్: మండలంలోని లక్కేటిపేట రాయిసెంటర్‌లో సార్మెడి సలం శ్యాంరావ్ అధ్యక్షతన చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్‌టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్‌తో ఈనెల 23న చలో ఉట్నూర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఆదివాసీ నాయకులు ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదాం భారీ సభ నిర్వహిస్తున్నామన్నారు. గత 30 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న ఆదివాసీ నాయకులు వలస వచ్చిన లంబాడాలను ఎస్‌టీ జాబితా నుంచి తొలగించాలనే ఏకైక డిమాండ్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీవో గ్రౌండ్‌లో ధర్మయుద్ధం పేరిటా ఆదివాసీల భారీ బహిరంగ సభకు అన్ని ఆదివాసీల సంఘాల నాయకులు తరలి రావాలన్నారు.ఈ సభకు అన్ని కుల సంఘాలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు కలిసి పని చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సెడ్మకి రామారావు, ఆరేబీంరావ్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆదివాసీ పెందూర్ రాజేశ్, జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిలాబాద్ ఆర్క ఓమేష్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కోశాధికారి పూసం జైతు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు ఉట్నూర్ అర్క వెంకట్‌రావు, గితేధర్ రాయిసెంటర్, లక్కేటిపేట్ పర్చకి ఆనందరావు పటేల్, సెడ్మకి భగవంత్‌రావు, మోర విష్ణుదాస్, మేస్రం లింగు, పెందోర్ వసంత్‌రావు, పర్చకి ప్రభు, పెందోర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



నార్నూర్‌లో వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఆదివాసీ నాయకులు



గాదిగూడ మండలం లక్కేటిపేటలో..

ఇందిరమ్మ ఇంటి కోసం..
దళారులను నమ్మి మోసపోకండి

- గృహ నిర్మాణ శాఖ ఏఈ నాసిర్

తలమడుగు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని, అయితే ఎవరూ కూడా దళారులను నమ్మి మోసపోవద్దని గృహ నిర్మాణ శాఖ ఏఈ నసీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం మండలంలోని తలమడుగు డోర్లీ, జరీ, కుచిలాపూర్, బరంపూర్, సుంకిడి, దగ్గదగ్గర గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు మండలంలో 465 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అందులో బేస్మెంట్ వరకు 75, రూఫ్ లెవల్ 175, రూఫ్ క్యాస్టడ్ 49, బీలో బి లెవల్ 142 నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా కొంతమంది స్థలాలు లేక 74 ఇళ్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదని, వాటిని కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా పనుల్లో నాణ్యత తప్పని సరిగా పాటించాలని కోరారు. ఇందిర ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం తక్కువ ధరకే ఇసుకను అందిస్తుందన్నారు. లబ్ధిదారుల త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. బేస్మెంట్ వరకు నిర్మించిన లబ్ధిదారులకు రూ.లక్ష, గ్రూప్ లెవల్ వరకు నిర్మించుకున్న లబ్ధిదారులకు రూ.2 లక్షలు, నిర్మాణం పూర్తయిన వారికి రూ.2-5 లక్షల వరకు అందిస్తున్నమని వారు పేర్కొన్నారు. ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అకౌంట్‌లో ఆన్లైన్ ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. మధ్య దళారులు నమ్మి ఎవరూ మోసపోవద్దని కోరారు.



● ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పరిశీలించి.. లబ్ధిదారులతో మాట్లాడుతున్న గృహ నిర్మాణ శాఖ ఏఈ నాసిర్



విద్యుత్ కాంతులీనుతున్న ఆలయం (ఇన్‌సెట్‌లో స్వామివారు)

జైనథ్‌లో జాతరకు ముస్తాబైన లక్ష్మీనారాయణ స్వామి ఆలయం

- నేడు పెద్దరథంపై ఊరేగనున్న స్వామివారు
- సుదూర ప్రాంతాలనుంచి తరలిరానున్న భక్తజనం

ఆదిలాబాద్(జైనథ్), నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో గల లక్ష్మీనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాలు చివరి రోజులో భాగంగా సోమవారం లక్ష్మీనారాయణ స్వామి పెద్దరథంపై ఊరేగనున్నారు. ఈ సందర్భంగా అతి ప్రాచినమైన జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి విగ్రహాన్ని వెండి ఆభరణలు, పట్టువస్త్రాలతో అలంకరించారు. దీంతో పాటు లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని వివిధ పూలతో పాటు వివిధ విద్యుత్ మెర్కురీ బల్బులతో అలంకరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి వచ్చే భక్తులకు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు జైనథ్‌లో మహా జాతర కొనసాగనుంది. ఈ బ్రహ్మోత్సవాలలో లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటే కోరిన కోరికలు పూర్తిగా నెరవేరుతాయని జైనథ్ గ్రామస్థులు భక్తుల ప్రగాఢ నమ్మకం. సోమవారం సాయంత్రం మూడు గంటలకు నిర్వహించే పెద్ద రథోత్సవానికి పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మహిళలు హాజరై జయప్రదం చేయాలని జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అడ్డి రూకేష్‌రెడ్డి, ఈట చంద్రశేఖర్‌లతో పాటు జైనథ్ గ్రామప్రజలు కోరారు.

కార్మిక సమస్యలపై నిరంతర పోరాటం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్

బోథ్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ అలుపెరగని పోరాటం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ పేర్కొన్నారు. ఆదివారం ఏఐటీయూసీ భవనంలో మండల మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ బీడీ కార్మికులు, ఆటో కార్మికులు, హమాలీ కార్మికుల సమస్యలపైన పోరాటం చేయడమే కాకుండా అంగన్‌వాడీ వర్కర్ల విషయంలో ముందుండి పోరాటం చేసిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్మిక సమస్యలపైన పోరాటం చేయడం వారి సమస్యల సాధనకు కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోదావరి, బీడీ కార్మిక సంఘం నాయకులు సత్యమ్మ గౌరుబాయ్, భగీర్థ మల్లవ్వ, గోర్లలక్ష్మీతో పాటు హమాలీ సంఘం అధ్యక్షుడు ఆశన్న, లింగన్న, అంగన్‌వాడీ ఉపాధ్యాయుల సంఘం నాయకురాలు సత్యబామ్, తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు



ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టిన పోలీసులు

ఉట్నూర్ వారసంతలో ట్రాఫిక్ క్లియర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఉట్నూర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): వారసంతలో ట్రా'ఫికర్' శీర్షికన ఈ నెల 3న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ఉట్నూర్ పోలీసులు స్పందించారు. ఉట్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మడావి ప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం ఉట్నూర్ వారసంతలో తోపుడుబండ్లు, చిల్లర దుకాణాలు రోడ్డుపై పెట్టి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తీసుకు వెళ్తున్న 108 అంబులెన్స్‌లకు సైతం ఇబ్బందులు ఏర్పడు తుండడంతో పోలీసులు ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడంతో పలువురు ప్రశంసించారు.

నేటి నుంచి సోయా కొనుగోలు

తాంసి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సహకార సొసైటీ ఆధ్వర్యంలో నేటి నుంచి సోయలు కొనుగోలు చేస్తున్నట్లు సీఈఓ కేశవ్ పేర్కొన్నారు. ఈ కొనుగోలు ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతాయని షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు పంటలను తీసుకురావాలని కోరారు. ప్రతీ రైతు సమన్వయం పాటించి కొనుగోళ్లకు సహకరించాలని ఆయన కోరారు.

నేడు ఇచ్చోడలో గ్రామసభ : ఈవో

ఇచ్చోడ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ గ్రామ సభ సోమవారం ఉదయం 11గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో నరేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించే గ్రామసభకు గ్రామస్థులు హాజరుకావాలని గ్రామ పంచాయతీ ఈవో సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల పరిధిలో ఎలాంటి పాన్ దుకాణాలు నిర్వహించవద్దని, విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు కావద్దనే ముఖ్య ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహించ తలపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

అంకాపూర్‌లో పంటల పరిశీలన

భీంపూర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంతర్గావ్, తాంసి (కే) యువ రైతులు కపిల్ యాదవ్, బక్కి ప్రవీణ్ యాదవ్‌లతో పాటు తదితరులు ఆదివారం నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్‌లో పంటలను పరిశీలించారు. సాగు విధానం, లాభాల గురించి స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. పసుపు పంటలో పాటించాల్సిన సాగు పద్ధతులను స్థానిక రైతులు ఉప్పల గంగాధర్ దంపతులు వివరంగా చెప్పారు. పంటలో నష్టాల నేపథ్యంలో అక్కడి పంటల గురించి తెలుసుకోవడం విశేషం.



పసుపు పంట గురించి తెలుసుకుంటున్న యువ రైతులు

95 శాతం పశువులకు వ్యాక్సినేషన్

● తలమడుగు పశు వైద్యాధికారి డాక్టర్ లావణ్య

తలమడుగు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): చలికాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ప్రభుత్వం ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలను అందిస్తుందని, మండలంలో ఇప్పటి వరకు 95 శాతం పశువులకు టీకాలు వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ లావణ్య పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మండలంలో దాదాపు 15 వేల పశువులు ఉన్నాయని, వాటిలో ఇప్పటివరకు 15,550 పశువులకు టీకాలు వేశామన్నారు. తలమడుగులో 40 వేల గేదలకు టీకాలు వేశామన్నారు. మిగితా పశువులకు కూడా సోమవారంతో పూర్తి చేస్తామన్నారు. రైతు సోదరులు తప్పకుండా పశువులన్నిటికీ టీకాలు వేయించుకోవాలని కోరారు. అదేవిధంగా పశువులకు ఇలాంటి వ్యాధి సోకిన వెంటనే పశు వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. పశువులను పెంపకం చేసే రైతులు పచ్చిగడ్డి కోసం అర ఎకరం భూమిని కేటాయించాలని పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇందులో పశువైద్య సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: గాలి కుంటూ వ్యాధి నిరోధక టికాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్ అన్నారు. ఆదివారం మండలంలోని కుంటాల కే గ్రామంలో సాముహిక గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల పశు పోశకులు జాగ్రత్త పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకన్న, నరేందర్, సురేష్, శివప్రసాద్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



తలమడుగు టీకాలు వేస్తున్న వైద్యాధికారి డాక్టర్ లావణ్య యాదవ్



కుంటాల(కే)లో టీకాలు వేస్తున్న డాక్టర్ రాథోడ్ జీవన్

ఊరంతా ఏకమయ్యారు.. రోడ్డు బాగు చేసుకున్నారు

సిరికొండ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు.. అని ఎదురు చూడలేదు ఆ గ్రామస్థులు. ఎవరో వచ్చి తమ గ్రామానికి రోడ్డు వేస్తారు అని కూడా వేచి చూడలేదు. గ్రామస్థులు, యువకులంతా కలిసి ఒక మాట అనుకున్నారు. అనుకున్నట్లుగానే రోడ్డును బాగుచేసుకున్నారు. మండలంలోని వాయిపేట్ గ్రామపంచాయతీ పరిధిలో గల భీంపూర్ గ్రామస్థులు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా కొట్టుకుపోయింది. నడిచేందుకు కూడా వీలు లేకుండా ప్రమాదకరంగా మారింది. దీనిపై గ్రామస్థులు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులను పలుమార్లు కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నా.. ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. దీంతో గ్రామస్థులంతా ఆదివారం ఏకతాటిపైకి వచ్చారు. ఆ ఊరిలో ప్రతీ కుటుంబం నుంచి రూ.200 చొప్పున మొత్తం రూ. 15 వేలు పోగేసి జేసీబీ చేత మట్టిరోడ్డును చదును చేయించి, బండరాళ్లను పేర్చి, ఇసుక, మొరం వేసి.. ఏకంగా 12 గంటల పాటు కష్టపడి రహదారిని బాగు చేసుకున్నారు. మారుమూల గిరిజన గ్రామస్థుల ఆలోచన పలువురికి ఆదర్శం అని అభిప్రాయపడ్డారు.



రోడ్డును చదును చేయిస్తున్న భీంపూర్ గ్రామస్థులు



గుంతల్లో బండరాళ్లు పేర్చుతూ..

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నేరడిగొండ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఊప్పు పోశెటి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల ఆరతీశారు బాధితున్ని మనోధైర్యం ఇచ్చారు. తొందరగా కోలుకోవాలని ఆ దేవుడిని ఆకాంక్షించారు. ఆయన వెంట లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్, మాజీ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దావుల భోజన్న, బుచన్న, గంగారెడ్డి, రాములు, తదితరులు ఉన్నారు.



మాజీ ఎంపీటీసీని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



చెరువుగూడ గ్రామంలో నిధుల లేమితో అర్ధాంతరంగా నిలిచిపోయిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం

ఐటీడీఏ పాలకవర్గ సమావేశం..
పాలకులకు పట్టదా?

(5వ పేజీ తరువాయి...)

కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లోని గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీల భవనాలకు నిధులు విడుదల చేయక పోవడంతో గ్రామ పంచాయతీ కార్యాలయాలు అర్ధాంతరంగా నిలిచిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పీవీటీజీ గిరిజనుల ఇళ్ల పథకం 2022లో రూ.25 కోట్లతో వెయ్యి ఇళ్ల నిర్మించాలని పనులు ప్రారంభించారు. ముందుగా రూ.8.50 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఇళ్ల పనులు పూర్తి అయినప్పటికీ మూడేళ్లుగా సక్రమంగా నిధులు విడుదల చేయకపోవడంతో ఇళ్ల పనులు కూడా అంతమాత్రమే జరిగాయి. ఇళ్లు పూర్తి చేసిన లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని పీవీటీజీ గిరిజనుల సంక్షేమ సంఘం నాయకులు పలుమార్లు మంత్రులను, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలవడం తో.. ఇటీవల రూ.16.44 విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా గిరిజన గ్రామాలకు మంజూరైన రోడ్ల పనులను చేపట్టడానికి అటవీ శాఖ అనుమతు లు మంజూరు చేయలేదు. ఫలితంగా గిరిజన గ్రామాలకు రోడ్ల నిర్మాణం, వంతెనల నిర్మాణం జరగాక అనాధిగా గిరిజనులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

వర్షాకాలంలో బాధలు వర్ణనాతీతం

ప్రతియేటా వర్షాకాలంలో వాగులు ప్రవహిస్తుండగా గత్యంతరం లేక ప్రాణాలకు తెగించి పొంగిపొర్లుతున్న నీటి ప్రవాహం నుంచి దాటుతూ ఇతర ప్రాంతాలకు చేరుకుంటున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పీవీటీజీ గిరిజనులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సైతం గిరిజన గ్రామాల్లో నిర్మించడానికి అటవీ శాఖ అడ్డంకులు ఏర్పడ్డాయి. ఐటీడీఏ ద్వారా గిరిజన ప్రాంతాల ప్రజలకు సేవలు అందిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేసిన చిన్న తరహా నీటి పారుదల శాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, చేపల పెంపకం, పట్టు పరిశ్రమల శాఖల సేవలు అంతగా గిరిజన ప్రాంతాల ప్రజలకు అందడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు సురక్షిత నీరు అందించాలని ఏర్పాటు చేసిన మంచినీటి సౌకర్యాలు కూడా గిరిజనులకు సక్రమంగా అందడం లేదు. 2009లో ఏజెన్సీ ప్రాంతాలలోని 200 గ్రామాలకు రూ.78 కోట్లతో కెరమెరి మండలం ధనోరా వద్ద ఏర్పాటు చేసిన ఫిల్టర్ బెడ్ నీళ్ల మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంకా వంద గ్రామాలకు కూడా నీళ్లు అందుబాటులోకి రాలేదు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నుంచి ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లోని ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీరు అందించాలని ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ ప్రయత్నిస్తున్నప్పటికీ.. ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో చర్చించి మరోసారి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తే.. ఈ మండలాల్లోని ప్రజలకు సురక్షిత మంచినీటి అవకాశాలు లభించే విధంగా ఉన్నాయి. ఇప్పటికైనా ఐటీడీఏక పాలకవర్గ సమావేశం నిర్వహించడానికి పాలకులు జిల్లా యంత్రాంగం ముందుకు రావాలని ఉమ్మడి జిల్లాలోని గిరిజన ప్రాంతాల ప్రజలు కోరుకుంటున్నారు.



సరస్వతీ అమ్మవారి దర్శనం కోసం లైన్‌లో భక్తులు

బాసరలో భక్తుల సందడి

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- గోదావరి తీరంలో కార్తీక స్నానాలు

బాసర, నవంబరు9 (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతి అమ్మవారి ఆలయల ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం సెలవు దినం తోడు పంచమి నక్షత్రం అక్షర శ్రీకార పూజల కోసం శుభముహూర్తం ఉండడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారి చెంత భక్తుల కోలాహలం కనిపించింది. అదే విధంగా గోదావరి తీరంలో స్నాన ఘట్టాలు జనసంద్రంగా మారాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తులు నదిలో స్నానాలు ఆచరించి దీపారాదనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పిల్లలకు అక్షర శ్రీకార పూజలు జరిపిస్తున్న భక్తులు

అడెల్లి పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

సారంగాపూర్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడెల్లి మహా పోచమ్మ నూతన ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంగనర్ జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఆలయంలో మొక్కులను మొక్కి, అమ్మవారికి పెరుగన్నంను నైవేద్యంగా సమర్పించారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొకుండా ఆలయ ఛైర్మన్ భోజాగౌడ్, ఆలయ ఇంచార్జీ ఈవో భూమన్నలు అన్ని చర్యలు తీసుకున్నారు.

పోతురాజుల విన్యాసం

విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ముగిసిన మొదటి ఆదివారం ఆనవాయితీగా పోతరాజుల విన్యాసాలను చేశారు. ఆలయం వద్దకు మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన భక్తులు పోతరాజుల విన్యాసాలు తిలకించారు.



ఆలయం వద్ద పోతురాజుల విన్యాసాలు

బోనాలను సమర్పించిన మండల వాసులు

సారంగాపూర్ మండలంలో మహా ప్రసిద్ధి గాంచిన మహాపోచమ్మ ఆలయంలో నూతన విగ్రహన్ని ఏర్పాటు చేసిన మొదటి ఆదివారం సారంగాపూర్ మండల కేంద్రంతోపాటు కౌట్ల(బి), జాంమలక్ చించోలి, స్వర్ణ, బీరవెల్లి, జీవిలి, వంజర్ గ్రామాలతో పాటు తదితర గ్రామాల అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులను మొక్కారు. అనంతరం సంపక్తి భోజనాలను చేశారు. దీంతో ఆలయం వద్ద జాతర సందడి నెలకొంది.



అమ్మవారి నూతన విగ్రహం

ఘనంగా అనంతపేట్ భీమన్న గంగస్నానోత్సవం

మామడ, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతపేట్ గ్రామంలో ఆదివారం భీమన్న గంగస్నానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భీమన్న గజాలను గ్రామంలోని ఇంటింటికీ తీసుకెళ్లగా భక్తులు పూజలుచేశారు. అనంతరం పొన్కల్ గోదావరికి గంగస్నానానికి తీసుకెళ్లారు. సోమవారం జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వీడీసీ సభ్యులు కోరారు.

నాటి ఆచారాలకు నేటికీ ప్రాధాన్యత

- ఖానాపూర్‌లో జేష్ఠలక్ష్మికి వీడ్కోలు

ఖానాపూర్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): అనాదిగా వస్తున్న ఆచారాలకు నేటి ఆధునిక యుగంలో సైతం ప్రాధాన్యతనిస్తూ ఆదివారం ఖానాపూర్‌లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఏడాది వానకాలం పంట చేతికంది కొత్త పంటను ఇంటికి తెచ్చే సమయానికి ఇంట్లో ఉన్న పాతవస్తువులను బయటపడేయడాన్ని జేష్ఠలక్ష్మి తరలింపు పేరిట ఓ ఉత్సవంలా నిర్వహిస్తారు. ప్రతీ ఇంటి నుంచి మగవీళ్లంతా ఇంట్లోని పాత చీపుర్లు, చాటలు, చిరిగిపోయిన బట్టలను వీడీసీ ఆధ్వర్యంలో డప్పుల చప్పుళ్ల నడుమ పొలిమేర వరకు తీసుకెళ్లి పారేశారు.



పాత వస్తువులను తీసుకెళ్తున్న ప్రజలు

'అమరుల ఆశయాలను కొనసాగిద్దాం'

కడెం, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిద్దె చింత గ్రామంలో భూమి, భుక్తి భారతదేశ విముక్తి కోసం విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం లింగన్న, అధ్యక్షుడు ఆత్రం మాణిక్‌రావు, సోయం బలవంత్‌రావు, దుందిరావు, ఆత్రం మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణం చేపట్టాలని డీసీసీ అధ్యక్షుడికి వినతి

నిర్మల్‌రూరల్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడిపల్లిగ్రామం నుంచి ఎల్లారెడ్డిపేట గ్రామం వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భీమ్‌రెడ్డి నేతృత్వంలో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావుకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుంట వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు వినతిపత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

లోకేశ్వరం, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనకాపూర్, అబ్దుల్లాపూర్ 2011-2012 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పూర్వఉపాధ్యాయులు, ప్రాధానోపాధ్యాయులు బొడ్డు లక్ష్మణ్‌తోపాటు ఉపాధ్యాయులు రాజేశ్వర్, కాశీరాం, రాజారత్నం, దయాకర్, నగేష్, వినయ్ పాల్గొన్నారు. పూర్వవిద్యార్థులు పాల్గొని ఆనాటి మధురస్మృతులను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు.

ఆశ్రమ పాఠశాల వార్డెన్ నిర్లక్ష్యం

- రాత్రి సమయాల్లో విధలకు గైర్హాజరు

పెంబి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): పెంబి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాల వార్డెన్ లక్ష్మీ రాత్రిసమయాల్లో హాస్టల్‌లో అందుబాటులో ఉండడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గత కొద్దిరోజులుగా తరచూ వార్డెన్ రాత్రి సమయాల్లో అందుబాటులో ఉండకపోవడంతో పిల్లల బాగోగులు ఎవరు చూసుకుంటారని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సాయంత్రం 5గంటలకు హాస్టల్ వదిలి వెళ్లిపోతున్నారని ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జైసింగ్ రాత్రి సమయాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆదివారం సాయంత్రం 5గంటలకే వార్డెన్ లక్ష్మీ హాస్టల్ నుంచి వెళ్లిపోయినట్లు అక్కడ ఏఎన్ఎం తెలిపారు. వార్డెన్ నిత్యం అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఖాళీగా ఉన్న వార్డెన్ కుర్చీ

ప్రయాణాలు ఇలా..

ప్రమాదాలు ఆగేదెలా?



పైభాగంలో కూర్చున్న ప్రయాణికులు



ఆరుగురితో బైకు ప్రయాణం..

- ప్రయాణికులను పరిమితికి మంచి ఎక్కించుకుంటున్న వాహనదారులు

భైంసా,నవంబరు9 (ఆంధ్రజ్యోతి): కొందరు వాహనదారులు ప్రయాణికులను పరిమితి మించి ఎక్కించుకుని ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం, పోలీసు, రవాణ శాఖాధికారులు చర్యలు చేపడుతున్నా కొందరి నిర్లక్ష్యం అమాయమకుల ప్రమాణాలు తీస్తోంది. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తున్న వారిపై పోలీసులు కొరడా జలిపిస్తూ జరిమానాలు విధిస్తున్నా కొందరు మార్పు రావడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. చోదకుల అజాగ్రత్త విధానాల మూలంగా ప్రమాదాలు పెరుగుతూ పోతున్నాయి. ప్రమాదమని తెలిసినా కొంతమంది వాహనాల పైభాగం, వెనుకవైపు భాగాల్లో వేలాడుతూ ప్రయాణాలు చేస్తున్నారు. వాహనాల చోదకులు, ప్రయాణీకులు రోడ్డు భద్రతా నియమావళికి అనుగుణంగా వ్యవహరిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



వ్యాన్ వెనుక భాగంలో వేలాడుతూ వెళ్తున్న ప్రయాణికులు


మార్నింగ్ వాకింగ్ చేస్తున్న వృద్ధులు


పరుగెడుతున్న యువకులు


వాకింగ్ చేస్తున్న యువతులు

ఉదయపు నడకతో ఉత్సాహం.. ఆరోగ్యం

- అడుగు గేస్తే.. ఆరోగ్యమే..
- ఉదయం పూట నడకపై ఆసక్తి
- ఒక్క అడుగు వేల .. లాభాలు
- నడక దేహానికి మంచిది


ఉదయం వ్యాయామం చేస్తున్న యువకులు

ముథోల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉదయపు నడకతో శరీరానికి ఉత్సాహం ఆరోగ్యం చేకూరుతుంది. నేటి యువత తెల్లవారిందంటే చాలు చిన్నారులు, యువకులు, నడివయస్కులు, వృద్ధులు అనే తేడా లేకుండా ఉదయాన్నే నిద్రలేచి పరుగులు తీస్తుంటారు. ఆరోగ్యంగా ఉండేందుకు ఉత్సాహం కనబరుస్తుంటారు. గుండెపోటు, మధుమేహం, రక్తపోటు మానసిక సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి వ్యాయామం ఒక తారకమంత్రం. అందుకే ప్రతి ఒక్కరూ నడకకు ప్రాధాన్యమిస్తుంటారు. వ్యాయామంలో ఒకభాగం...నడకదీని వలన కలిగేప్రయో జనాలు దైనందినజీవితంలో దానిఆవశ్యకతపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.వ్యాయామంలో భాగంగా నడక శరీరానికి ఎంతోమేలు చేస్తుంది. అయితే యథాలపంగా కాకుండా నడకపైన దృష్టికేంద్రీకరించ గలిగితే మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు. ఉదయం పూట చాలా మంది మార్నింగ్ వాక్ అంటూ తమదైన శైలిలో తిరిగేస్తుంటారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి వాకింగ్ చేయడంతో ఎంతో లాభదాయకం. కానీ కొన్ని నియమాలు పాటిస్తుంటే మరింత ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.ఆరోగ్యం కోసం నడక అత్యంత సులువైన మార్గం క్యాలరీలు ఖర్చవడమే కాదు. మానసిక సాత్వాన లభిస్తుంది. అదే నడకకు ధ్యానాన్ని జతచేయ గలిగితే మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చు.ఒత్తిడి దూరం అవుతుంది.శరీరానికి ప్రశాంతత లభిస్తుంది. విపాసన నడక పరిగణించే ఈవిధానం వందల ఏళ్లుగా ఆచరణలోఉన్నదే... తలకాస్త పైకెత్తి కళ్లు మాత్రం నేల పైనే ఉంచి ఒక్క అడుగును గమనించుకుంటూ సాగడమే విపాసన నడక. ప్రస్తుం యాంత్రిక జీవన విధానం గమనిస్తే పూర్తిగా హడావిడే. ఒక సమయంలో ఎన్నో రకాల పనులు దానివల్ల చెప్పలేనంత ఒత్తిడి, ప్రశాంతతతో పాటుఆరోగ్యం సొంతం కావాలంటే ఈతరహా విధానం సరైన ఆలోచన. ధ్యానంతో కూడిన నడకతో ఒత్తిడి, కంగారు దూరమవుతాయి. మనసుకు లభించే సాత్వాన దీర్ఘకాలం ఉంటుంది. అధికరక్తపోటు అదుపులో ఉండటం, శ్వాస సంబంధిత సమస్యలు దీర్ఘకాలిక నొప్పులు తగ్గడం, సంతాన సాఫల్యం వృద్ధి చెందడం లాంటి మరిన్ని ప్రయోజనాలు సిద్ధిస్తాయని నిపుణులు అంటున్నారు. ఉదయం నిద్ర లేచిన తర్వాత కాలకృత్యాలు తీర్చుకొని నడక ప్రారంభించడం ఎంతో ఉత్తమం. ఎందుకంటే ఉదయం పూట స్వచ్ఛమైన వాతావరణం ఉంటుంది. సూర్యోదయం నుంచి వెచ్చని కిరణాలు శరీరానికి తగులుతుంటే ఆహ్లాదంగా ఉంటుంది.

నడక మెళకువలు

మార్నింగ్ వాక్ చేసే సమయంలో సౌకర్యవంతమైన చెప్పులు ధరించండి. ప్రశాంతవంతమైన వాతావరణంలో నడవండి. చుట్టూతోట, ఉద్యానవనం లేదంటే ఖాళీ స్థలం ఉన్న ప్రాంతాల్లో నడిచేందుకు ప్రయత్నించండి. నడిచే సమయంలో తేలికపాటి శ్వాస దీర్ఘంగా తీసుకునేందుకు ప్రయత్నించండి. ఎలాంటి ఆలోచనలకు తావివ్వకూడదు. శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించేందుకు తగుమోతాదులో నీటిని తాగిస్తుండాలి. మార్నింగ్ వాక్ చేసుముందు తర్వాత ఒక గ్లాసు నీటిని తప్పకుండా సేవించాలి. మార్నింగ్ వాక్ చేసేటప్పుడు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దు. నడిచే సమయంలో మీచేతులను చక్కగా నిటారుగా ఉంచి క్రమంగా వెనుకకు ముందుకు కదిలిస్తూ నడవాలి. గుండె జబ్బులు ఉన్నవారు రక్తపోటు సమస్యతో బాధపడుతున్న వారు ఇతరజబ్బులతో బాధపడుతున్న వారువాకింగ్ చేయాలంటే వైద్యుల సలహా తీసుకోవాల్సి ఉంటుంది.ప్రతి వ్యక్తి తమతమ వయస్సుకు తగ్గట్టు వారి సామర్థ్యం మేరకు నడవ వలసి ఉంటుంది. ప్రస్తుతం ఉరుకులు పరుగుల మయమవుతున్న జీవితంలో కనీసం 20 నుంచి 25 నిమిషాలు మీ ఆరోగ్యం కోసం కేటాయించుకోవాలి.

నడకతో లాభాలు

ప్రతిరోజు క్రమం తప్పకుండా మార్నింగ్ వాక్ చేస్తుంటే శరీరంలోని కండరాలు బలిష్టంగా తయారవుతాయి. శరీరంలో పేరుకుపోయిన పనికిరాని కొవ్వు కరిగిపోతుంది. ఎంత ఎక్కువ నడిస్తే అంత ఎక్కువ క్యాలరీలు కరిగి ఉబకాయం తగ్గుతుంది. ప్రాతకాలంలో వచ్చే స్వచ్ఛమైన గాలి ఊపిరితిత్తుల్లోకి రక్తాన్ని శుభ్రపరిచేందుకు దోహదపడుతుంది. దీంతో శరీరంలో ఆక్సీ హిమోగ్లోబిన్ రక్తనాళాలకు స్వచ్ఛమైన ప్రాణ వాయువును లభిస్తుంది.

ప్రతీ రోజు ఆరోగ్యం కోసం కేటాయిస్తా



నేను ప్రతిరోజు నాఆరోగ్యం కోసం వేకు వ జామున ఒక గంట సమయాన్ని కేటా యిస్తా.సుమారు నాలుగు కిలో మీట ర్లు నడకతో పాటు వ్యాయామం చేస్తాను. ఉదయాన్నే కాలకృత్యాలు తీర్చుకొని వేడి నీరు తాగి గంట పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం దిన చర్యలో ఒక భాగం. దైనందిన జీవితంలో ఒత్తిడి తగ్గించేం దుకు ఆరోగ్యంగా ఉండేందుకు ఇది మంచి అలవాటు.

- ఇలియాస్

నడక నాలుగు విధాలు మంచి చేస్తుంది



నడక నాలుగు విధాలు మంచి చేస్తుందని పెద్ద చెబుతుంటారు. ఇది నిజం. నేటి హైటెక్ కాలంలో పని ఒత్తిడితో పాటు అనేక కల్తీ తిండిలను గుర్తు లేకుండానే భుజిస్తున్నాం. శారీరక శ్రమ చేసినట్ల యితే ఆరోగ్యంతో పాటు ఆయుష్షు పెరుగుతుంది. ప్రతి రోజు గంటపాటు ఉదయం దీనికోసం కేటాయిం చినట్లయితే జీవితాం తం మెరుగైన జీవితాన్ని ఆస్వాదించవచ్చన్నది నా నమ్మకం. మంచి అల వాట్లు, నడక, వ్యాయామం చేసినట్లయితే ఎలాంటి వ్యాధులు దరి చేరవు.

- రాజ్ కుమార్ మిశ్రా

మార్నింగ్ వాక్‌తో మంచి ఆరోగ్యం



మార్నింగ్ వాక్‌తో మంచి ఆరోగ్యం లభిస్తుంది. నేను ప్రతీ రోజు 5కిలో మీటర్ల వరకు నడిచిన తర్వాత సూర్య నమస్కారాలు చేస్తాను. అంతేకాకుండా పెద్దలు చెప్పిన చిన్న చిన్న వ్యాయామాలు సైతం చేస్తాం. సుమారు గంట పది నిమిషాలు వేకువజా మున ఆరోగ్యం కోసం కేటాయిస్తాను. ఉదయం పూట నడిచినట్లయితే ఈ నడక సర్వరోగాలను రానీయకుండా తారక మంత్రంగా పని చేస్తుందని నా నమ్మకం.

- హరికృష్ణ

క్రైం సమాచారం

విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత


ఆవు కళేబరం

లోకేశ్వరం,నవంబరు 9(ఆంధ్రజ్యోతి):విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన ఆదివారం నగర్ తండా గ్రామంలో జరిగింది. జాదవ్ స్వామికి చెందిన ఆవు మేత మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిందని బాధితుడు అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ గద్దె కిందకి ఉండడం వల్లే ఈప్రమాదం జరిగిందని, ఆవువిలువ రూ.60 వేల వరకు ఉంటుందని రైతు రోదిస్తూవేడుకున్నాడు.తనకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని జాదవ్ స్వామి కోరాడు.

అగ్నిప్రమాదంలో ఇళ్లు దగ్ధం


మరలపెల్లిలో కాలుతున్న ఇళ్లు

బోథ్,నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మరలపెల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదంలో ఇందూరు మల్లేష్ అనే వ్యక్తికి చెందిన ఇల్లు ఇంటిలోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది. ఇంట్లోదేవుని గుడివద్ద దీపం వెలిగించి ఇంటిలోని వారందరు పొలం పనులకు వెళ్లిపోయారు. దీపం వల్లనే అగ్నిప్రమాదం సంభవించిందని ఇరుగుపొరుగు తెలిపారు. అగ్ని ప్రమాదం సంభవించగానే 100 డయల్ చేయడంతో స్పందించిన పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాగా వీఆర్వో నష్టం జరిగిన ఇంటిని పరిశీలించడం జరిగింది. అగ్ని ప్రమాదం వల్ల ఇంటి పాటు ఇంటిలోని సామగ్రి కాలిపోవడంజరిగిందని, దాదాపు రూ.5లక్షల మేరకు నష్టం సంభవించి ఉంటుందని కుటుంబీకులు అన్నారు.కట్టుబట్టలతో మాత్రమే మిగిలి పోయారు. మమ్మలను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

మొక్కజొన్న పంట ధ్వంసం


మొక్కజొన్నను పరిశీలిస్తున్న రైతు

నార్నూర్,నవంబరు9(ఆంధ్ర జ్యోతి): మండలంలోని గుండాల గ్రామానికి చెందిన పంద్రం లచ్చు పటేల్ అనే రైతు తనకున్న ఐదు ఎక రాలలో జొన్న పంట సాగు చేశారు. శనివారం రాత్రి సమయంలో అడవి పందుల జొన్న పంటలను తొక్కిమొక్కల్ని చిందర వందర చేసినట్లుగా బాధిత రైతు వాపో యారు. అడవి పందుల వల్ల పంటనష్టాన్ని సంబంధితశాఖలు పరిశీ లించి నష్టపరిహారం అందించాలని బాధిత రైతు కోరుతున్నాడు.

ఉద్యోగాల పేరుతో మోసం- నిందితుడి అరెస్టు

మావల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాల పేరుతో మోసం చేసిన ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు మావల సీఐ స్వామి తెలిపారు. ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న నిందితుడు గోర్ల శంకర్ ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ పని చేస్తున్న విశ్వేశ్వర్ నుంచి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తానని నమ్మబలికి మొత్తం రూ.1,90,000 దోచుకున్నాడు. 2025 జులై 1న నిందితుడు గోర్ల శంకర్, సోన్‌పల్లి గ్రామానికి చెందినవాడినని చెప్పి, ఫిర్యాదుదారునికి కాంట్రాక్టు ఆధారిత ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తానని చెప్పాడు. అయితే ఉద్యోగం విషయమై ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, గ్రామంలో లేడని తేలింది.దీంతో మోసపోయానని తెలుసుకున్న బాధితుడు విశ్వేశ్వర్ మావల పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశాడు.. ఈ మేరకు పోలీసులు నవంబరు 6న కేసు నమోదు చేసి, నవంబర్ 9న మావలలోని రామనగర్ వద్ద గోర్ల శంకర్‌ను అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకొని, డబ్బును వ్యక్తిగత అవసరాలు, విలాస ఖర్చులకు వాడినట్టు తెలిపాడు. ఈ విచారణలో శంకర్ పెన్షన్, ఇంద్రమ్మ హౌసింగ్ పథకాల పేరుతో మరికొంతమందిని కూడా మోసం చేసినట్టు తేలిందన్నారు.

ప్రయాణం ప్రాణ సంకటం

- అదుపు తప్పితే అంతే..
- పట్టించుకోని అధికారులు


కోతకు గురవుతున్న రహదారి

ఇచ్చోడ,నవంబరు,9(ఆంధ్రజ్యోతి):ఏ గ్రామానికైనా రవాణా సదుపాయం చాలా ముఖ్యం. అందులోనూ గ్రామీణ ప్రాంతాల నుంచి మండల జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే రహదారులు బాగుండాలి. మారుమూల గిరిజన గ్రామాలకు మట్టిరహదారుల మీద ప్రయాణంతో నరకం అనుభవించాల్సి వస్తోంది. ఇచ్చోడ మండలంలోని గ్రామీణ రహదారులు కంకరతేలి, గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. ఇచ్చోడ నుంచి సిర్మిచెల్మ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గేర్జం సమీపంలో ఉన్న చిన్నపాటి వంతెన వద్ద రోడ్డు కోతకు గురైంది. జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదారి వెంటే రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఏమాత్రం అదుపుతప్పిన తీవ్ర ప్రమాదం వాటిల్లే ఆస్కారం ఉంది. రెండు చోట్ల రోడ్డు సగానికి సగం కోతకు గురైంది. ఆ మార్గంలో ప్రయాణించే ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు రహదారి అంచుకు వెళ్తే ఎక్కడ గోతుల్లో పడతామోనని భయపడుతున్నారు. అంతేకాక భవిష్యతులో మిగితా భాగము కుప్పకూలే స్థితిలో ఉంది. ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, చించోలి, నవేగాం, దరంపూరి, మాన్కాపూర్, నర్సాపూర్, సిరిచెల్మ, మల్యాల, కేశవపట్నం,గుండాల తదితర గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

మరో పండరిపురంగా కుభీర్ విఠలేశ్వరుడు

- భక్తుల కొంగు బంగారం
- జాతరకు ముస్తాబు
- రేపటి నుంచి జాతర ప్రారంభం


కాశీవిశ్వనాథ ఆలయం, నవగ్రహాల ఉపఆలయాలు


కొలువు దీరిన విఠలరుక్మాయి దేవతామూర్తులు

కుబీర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న శ్రీ విఠలేశ్వర ఆలయం మండల వాసులకు ఇది మరో పండరి పురంగా విరాజిల్లుతోంది. విఠలేశ్వరుని దర్శనంతో భక్తులు కొర్కెలు తీరి కొంగుబంగారంల నిలుస్తోందని ఇక్కడి భక్తుల నమ్మకం. శుభకార్యక్రమాలకు ముందు ఆలయంలో విఠలరుక్మిణి దేవతా మూర్తుల పాదాల వద్ద సమర్పించిన తరువాతే వితరణ ప్రారంభిస్తారు. ఈ ఆలయంలో వివాహాలు జరపడంతో అష్ట ఐశ్వర్యాలు సిద్ధించి పిల్లా పాపలతో కాపురం సుఖ సంతోషాలతో కొనసాగుతుందని ఇక్కడి వారికి గట్టి నమ్మకం. మండలానికి మూడు పక్కల మహారాష్ట్ర స్టేట్ ఉండడంతో అక్కడిసంస్కృతి సాంప్రదాయాలు అధికంగా కొనసాగుతాయి. సుమారు 450ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో నిత్యపూజలు జరుగుతాయి. ప్రతి కార్తీక మాసం తరువాత 7వ రోజు నుంచి ఆలయంలో తాళ సప్తమి వేడుకలు వారం రోజుల పాటు కొనసాగి చివరి రెండు రోజులు విఠలేశ్వరస్వామి జాతర జరుగుతుంది. ఆలయంలో ఉట్టిపడే శిల్పసంపద రాతి స్తంభాలపై చెక్కిన శిల్పాలు అపురూపంగా ఉన్నాయి. గర్భగుడి పెద్ద పెద్ద రాతి స్తంభాలతో అమర్చిన విధానం చూపరులను ఆశ్చర్య పరుస్తుంది. గర్భగుడి ముందు భాగంలో ఉన్న స్తంభాలపై చెక్కిన శిల్పాలు, ఆర్యభాషలో చెక్కిన శిలా శాసనం కనిపిస్తుంది. ఇది హెమడ్ పత్ ఆలయంగా పిలుస్తారు. అంటే సూర్య అస్తమయం నుంచి సూర్యోదయం లోపు ఒక రాత్రిలో గర్భగుడిని నిర్మాణం పూర్తిచేసినట్లు చరిత్రఉంది. ఆలయ ప్రాంగణంలో ఎడమ వైపు కాశీ విశ్వనాథ,కుడివైపు శనిదేవుడు ప్రక్కనస్వామి ఆలయం, వెనక వైపు వరసిద్ధి వినాయక ఆలయం నాగదేవత విగ్రహాలుఉన్నాయి.


జాతరకు ముస్తాబు

కార్తీక పౌర్ణమి ముగిసిన వారం రోజులకు సప్తమి వేడుకలతో జాతర ప్రారంభంమవుతుంది. ఈ సందర్భంగా దేవాలయానికి రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు కుల సంఘాల ఆలయ కమిటీ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేసి జాతరకు కావాల్సిన ఏర్పాట్లలో బిజీబిజీగా ఉన్నారు. ఈ జాతర సప్తమి వేడుకలు వారం రోజులుగా కొనసాగుతాయి. ప్రతీ రోజు తాళసప్తమి భజనలు భక్తిసంకీర్తనలు కొనసాగుతాయి. ఈ నెల 11వ తేదీన జాతర ప్రారంభం అయి 18న జాతర ముగిసి, ఇదే రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. జాతరకు జిల్లా వాసులతో పాటు పొరుగు మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారు.

సంస్కృతిక కార్యక్రమాలు

జాతరను పురస్కరించుకొని ఆలయంలో పలు ప్రత్యేక సంస్కృతిక భజన కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రాత్రి 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి. 11వ తేదిన వడ్లప్ నారాయణ్‌ఖేడ్‌కు చెందిన బాల కీర్తన్‌కర్ శ్రీ చైతన్య మహారాజ్, 12వ తేదిన అందేగాంకు చెందిన శ్రీ బాబు మహారాజ్, 13వ తేదిన దత్తపీఠం ఆష్టి బెంద్రికి చెందిన శ్రీ బాల యోగి శ్యాం సుందర్ గిరి స్వామిజీ, 14వ తేదిన కుర్తివాడకు చెందిన శ్రీ శివమూర్తి మహారాజ్, 15వ తేదిన బండా రెంజల్ మండల్ బిచ్కుందకు చెందిన శ్రీ హన్మండ్లు మహారాజ్, 16వ తేదిన శాంతాపూర్‌కు చెందిన శ్రీశ్రీనివాస్ మహారాజ్, 17వ తేదిన శాహాపూర్‌కు చెందిన శ్రీ ప్రేమమూర్తి పరమేశ్వర్ మహారాజ్, 18వ తేన శ్రీ పేమమూర్తి మహారాజ్ కాళ కీర్తన,భండార కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఐక్యమత్యంతో దినదిన అభివృద్ధి



ఆలయ అభివృద్ధికి గ్రామస్తులతో కలిసి ఐక్యమత్యంగా పనులలు చేపడుతున్న భక్తులకు కావాల్సిన ఏర్పాటు పూర్తి చేస్తున్నాము. అతి పురాతణమైన ఆలయం కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటున్నారు. ఆలయంలో పూజలు చేసి నూతన పనులు చేపట్టడం ఇక్కడి ప్రజల నమ్మకం.

-బొట్టె పెంటాజీ, ఆలయ అధ్యక్షుడు

భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం



భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశాం. పెళ్లిలను నిర్వహించేందుకు కళ్యాణ మండపం, త్రాగునీటి వసతి ఆలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఆలయం అభివృద్ధి చెందుతుంది.

సూది రాజన్న, ఆలయ ఉపాధ్యక్షుడు

అనుమతులు లేకుండానే అడ్డగోలుగా పంట కొనుగోలు

బోథ్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలోకొంత మంది వ్యాపారులు ప్రభుత్వం పరంగా మార్కెట్ కమిటీ తరఫున ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ధరల కొనుగోలు చేస్తున్నట్లు ఆరోగ్యం వస్తున్నాయి. దీంతో అవసరం ఉన్న రైతులు ఆర్థికంగా నష్టపోయే అస్కారం ఉంది.


సోనాలలో వ్యాపారి దుకాణం

అనుమతులు ముగ్గురికి కొనుగోలుదారులు పదిమంది

సోనాల మండల కేంద్రంలో పంట కొనుగోలుకు కేవలం ముగ్గురు మంది వ్యాపారులకి అనుమతులు ఉన్నాయి. అయితే అనుమతులు లేకుండా దాదాపు పది మంది వ్యాపారులు పంట కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతుల కోసం మార్కెట్ కమిటీలో లక్ష రూపాయల డిపాజిట్ పెట్టి లైసెన్స్ పొంది కొనుగోలు చేస్తున్న వ్యాపారులు అనుమతులు లేని వ్యాపారుల వల్ల నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు. తాము నిబంధన ప్రకారం పంట కొనుగోలు చేస్తుంటే అనుమతులు లేని వారు ఇష్టానుసారంగా పంటలను కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు. మార్కెట్ కమిటీ అధికారులు అనుమతి లేని వ్యాపారుల పైన దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

అనుమతులు లేని వ్యాపారులు ఏటా మోసాలే

మార్కెట్ కమిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు చేసే కొంత మంది వ్యాపారులు ప్రతియేటా రైతులను నిండా ముంచి చేతులెత్తేస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ఉట్నూర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి దాదాపు రూ.కోటి మేరకు రైతుల ధాన్యం కొని డబ్బులు చెల్లించక చేతులేత్తేశాడు. బోథ్ మండల కేంద్రంకి చెందిన ఓవ్యాపారి సైతం మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన రైతుల నుంచి దాదాపు కోటిరూపాయల ధాన్యం కొనుగోలు చేసి పరారయ్యాడు. నష్టపోయామంటూ జిల్లా కలెక్టర్‌కు ఈ విషయమై రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

లైసెన్స్ లేకుంటే చర్యలు తప్పవు

రైతుల ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారుల వద్ద ప్రభుత్వ పరంగా మార్కెట్ కమిటీ తరపున జారీ చేసిన లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని లేకుంటే చర్యలు తప్పవని మార్కెట్ కమిటీ కార్యదర్శి విఠల్ పేర్కొన్నారు. త్వరలోనే దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కేజీబీవీలో విషాదం

నర్సాపూర్(జి),నవంబరు9(ఆంధ్రజ్యోతి):నర్సాపూర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) ప్రాంగణంలో విషాదం చోటుచేసుకుంది.అసిస్టెంట్ కుక్ గన్నారం దివ్యశ్రీ, ధర్మరాజు దంపతుల నాలుగేళ్ల కుమార్తె శాన్వితగత నెల20వ తేదీన కేజీబీవీ ప్రాంగణంలో ఆడుకుంటూ ప్రమాదవ శాత్తు వేడి కర్రీ గిన్నెలో పడిపోయింది. తీవ్రంగా గాయపడిన చిన్నారిని వెంటనే హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె శనివారం ఉదయం మరణించింది. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. తల్లి దివ్యశ్రీ ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్ 174 సీఆర్‌పీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

బజార్ హత్నూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వస్తున్న క్రమంలో ఎడ్లబండికి కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో తల్లి మృతి చెందగా కొడుకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న సంఘటన ఆదివారం బజార్ హత్నూర్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బజార్ హత్నూర్‌నికి చెందిన కానిందేరత్న (48) వ్యవసాయ పనులు ముగించుకుని కుమారుడితో కలిసి ఎడ్ల బండిపై ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో ఇచ్చోడ నుంచి బజార్ హత్నూర్ వైపు వెళుతున్న తరడపు ప్రదీప్ అనే వ్యక్తి కారు ఎడ్ల బండిని ఢీకొట్టగా కొంత దూరం వరకు ఈడ్చుకెళ్లింది.ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కాగా తీవ్రగాయాలపాలైన కొడుకు లక్ష్మణ్ చికిత్స పొందుతున్నట్లు వివరించారు.

NOTICE TO RESPONDENT OF THE DAY FIXED FOR THE HEARING OF THE APPEAL
(Under Order 41 Rule 14 C.P.C.)
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT NIRMAL
A.S.NO. 06 OF 2025

BETWEEN:
Smt. Ch. Hemalatha (Died) per her LR Appellant No.2. ...Appellants
AND
G. Jagan Mohan Reddy and others ...Respondents / Respondents

To
R-1: G. Jagan Mohan Reddy s/o Ganga Reddy, aged 66 years, Occ: Agril, R/o H.No. 6-1-143, New Bank Colony, Kanteshar, Nizmabad.
R-2: Gaddam Srinivas Reddy S/o Jaganmohan Reddy, aged about 42 years, Occ: Pvt. Employee R/o New Bank Colony, Kanteshwar, Nizamabad.

TAKE notice that an appeal from the Judgment and Decree dated 23-11-2019 in OS No. 48 of 2013 on the court of Senior Civil Judge at Nirmal and presented by the Appellants and registered in this Court and that the 5th day of December, 2025 has been fixed by this Court for the hearing of this Appeal. If no appearance is made on your behalf by your self or by Pleader or by some one by Law authorized to act for you in this appeal, it will be heard and decided in your absence.

Published as per the orders of the Hon'ble court Dt: 24-09-2025 as extended on 30-10-2025

B. SHUBHA KARAN, B.sc. LLB Advocate, H.No.5-11-95/3, Priyadarshini Nagar, Nirmal. Cell: 9908099362

NOTICE TO RESPONDENT OF THE DAY FIXED FOR THE HEARING OF THE APPEAL
(Under Order 41 Rule 14 C.P.C.)
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT NIRMAL
A.S.NO. 05 OF 2025

BETWEEN:
Smt. Ch. Hemalatha (Died) per her LR Appellant No.2. ...Appellants
AND
G. Jagan Mohan Reddy and others ...Respondents / Respondents

To
R-1: G. Jagan Mohan Reddy s/o Ganga Reddy, aged 66 years, Occ: Agril, R/o H.No. 6-1-143, New Bank Colony, Kanteshar, Nizmabad.
R-2: Gaddam Srinivas Reddy S/o Jaganmohan Reddy, aged about 42 years, Occ: Pvt. Employee R/o New Bank Colony, Kanteshwar, Nizamabad.

TAKE notice that an appeal from the Judgment and Decree dated 23-11-2019 in OS No. 48 of 2013 on the court of Senior Civil Judge at Nirmal and presented by the Appellants and registered in this Court and that the 5th day of December, 2025 has been fixed by this Court for the hearing of this Appeal. If no appearance is made on your behalf by your self or by Pleader or by some one by Law authorized to act for you in this appeal, it will be heard and decided in your absence.

Published as per the orders of the Hon'ble court Dt: 24-09-2025 as extended on 30-10-2025

B. SHUBHA KARAN, B.sc. LLB Advocate, H.No.5-11-95/3, Priyadarshini Nagar, Nirmal. Cell: 9908099362





పిల్లలకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు

- జిల్లా వ్యాప్తంగా 46 వాహనాల సీజ్
- మైనర్లు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా ఆదివారం అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో వాహనాలు నడుపుతున్న మైనర్లను అదుపులో తీసుకున్నారు. మొత్తం 46 మైనర్ డ్రైవింగ్ వాహనాలు సీజ్ చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. మైనర్లు వారి తల్లిదండ్రులకు కలిపి మొత్తం 70 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం మైనర్లు వాహనం నడుపుతూ ఏదైనా ప్రమాదానికి గురైనా, ఎటువంటి చర్యకు పాల్పడినా వాహన యజమాని, వారి తల్లిదండ్రులదే బాధ్యతని ఎస్‌హెచ్‌వోలు చెప్పారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు పూర్తిబాధ్యతను తీసుకోవాలని సూచించారు. తనిఖీల్లో జిల్లాలో ఉన్న అన్నిస్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు.



ఎస్సారెస్పీ నుంచి ఖానాపూర్, కడెం మండలాలకు సాగునీటిని అందించే డీ-27 కెనాల్ ఇదే..

- అధ్వానంగా మారుతున్న డీ27, 28 పంట కాలువలు
- ఓవైపు మట్టి.. మరోవైపు గండ్లు
- అతివృష్టితో గట్టెక్కిన వానాకాలం పంట
- ఇలాగే ఉంటే యాసంగి సాగుపై అన్నదాతల్లో అనుమానాలు
- మరమ్మతులు పూర్తి చేస్తామం టున్న అధికారులు
- ఈ రెండు ఉపకాలువల కింద 14వేల ఎకరాల ఆయకట్టు

సరస్వతీ ఉప కాలువలకు ఎన్నాళ్లీ దుస్థితి?

ఖానాపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఖానాపూర్, కడెం, పెంబి మూడు మండలాల రైతాంగానికి జీవనాధారంగా ఉన్న సరస్వతి కెనాల్ ఉప కాలువలైన డీ-27, డీ-28 అధ్వాన స్థితికి చేరుతున్నాయి. మూడుమండలాల్లో దాదాపు 14వేల ఎకరాలకు నీరందించే డీ-27, 28 పంట కాలువలను అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాలువల్లో మట్టి పేరుకోవడం, గండ్లు పడడం, పిచ్చిమొక్కలతో నిండిపోవడంతో శ్రీరాంసాగర్ నుంచి సరస్వతి కెనాల్ ద్వారా వచ్చే నీరు డిస్ట్రిబ్యూటర్ డీ-27, 28 చివరి ఆయకట్టు వరకు ఆశించిన స్థాయిలో చేరడం లేదు. రానున్న యాసంగిలో సాగుకు తిప్పలు తప్పవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మూడు మండలాలకు జీవనాధారం..

ఖానాపూర్, కడెం, పెంబి మండలాల రైతులకు డీ-27, 28 కాలువలే ప్రధాన జీవనాధారంగా ఉన్నాయి. 22 కిలోమీటర్ల మేరకు నీరందించే డీ-27 పంట కాలువ పరిధిలో ఖానాపూర్‌లోని 9 గ్రామాలు ఎక్బాల్‌పూర్, ఖానాపూర్ (తిమ్మాపూర్) తర్లపాడ్, పాతతర్లపాడ్, సత్తెనపల్లి, బీర్నంది, కొమ్ముతండా, ఇప్పమాడ, ఎల్లాపూర్, కడెంలోని మూడు గ్రామాలు నర్సాపూర్, లింగాపూర్, మద్దిపడగ మొత్తం 12 గ్రామాల పరిధిలో 9,500 ఎకరాలు సాగవుతోంది. డీ-27 ద్వారా అందే సాగునీటితో పంటలు పండిస్తూ రైతులు జీవనాధారం పొందుతున్నారు. డీ-28 పరిధిలో మొత్తం 4,200 ఎకరాల ఆయకట్టు ఉండగా ఖానాపూర్‌లో 9కిలోమీటర్ల మేరకు, పెంబి మండలంలో 10 కిలోమీటర్ల మేరకు ఈకెనాల్ ఉంటుంది. ఖానాపూర్‌లో ప్రధానంగా సింగాపూర్, సింగాపూర్ తండా, రాజూరా, బావాపూర్, దాసునాయక్ తండా, పెంబి మండలంలోని నాగాపూర్, మందపల్లి, పెంబి తండా, పెంబి గ్రామాలకు డిస్ట్రిబ్యూటర్ 28 నీరందిస్తుంది. ఈ మూడు మండలాలలో సుమారు 14వేల ఎకరాల సాగు ఈ రెండు ప్రధాన పంట కాలువలపై ఆధారపడి ఉందంటేనే ఈ పంట కాలువలకు ఎంత ప్రాధాన్యత ఉందో తెలుస్తోంది.



సింగాపూర్ వద్ద డీ-28 కెనాల్‌కు పండిన గండిని చూపుతున్న రైతులు (ఫైల్)

పేరుకున్న మట్టి, పలుచోట్ల గండ్లు

మూడు మండలాల రైతాంగానికి జీవనాధారంగా ఉన్న సరస్వతి ఉప కాలువలైన డిస్ట్రిబ్యూటర్ 27, 28 పరిస్థితి అధ్వానంగా తయారైంది. 22 కిలోమీటర్ల పొడవుతో ఉన్న డిస్ట్రిబ్యూటర్ 27 కాలువలో 20 కిలోమీటర్ల మేరకు ఎక్కడికక్కడ మట్టి పేరుకుంది. సాగునీరు చివరి ఆయకట్టుకు చేరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కాలువలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడం, పలుచోట్ల గండ్లు పడడంతో ఎస్సారెస్పీ సరస్వతి కెనాల్ ద్వారా వస్తున్న నీరంతా ఆయకట్టుకు చేరకుండా వృథాగా పోతోందని రైతులు చెప్తున్నారు. ఇక డిస్ట్రిబ్యూటర్ 28 పరిస్థితి కూడా అలాగే ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం సింగపూర్ వద్ద 1.65 కిలోమీటర్ల మేరకు పలుచోట్ల గండ్లు పడి నీరంతా వృథా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులకు ప్రతిపాదనలు

ఈ ఏడాది భారీగా వర్షాలు కురవడంతో రైతులకు వానకాలం పంట సాఫీగా సాగిందని, రానున్న యాసంగిలో మాత్రం డీ-27, 28 పంట కాలువల మరమ్మతులు చేపట్టకపోతే ఇబ్బందులు తప్పవని గ్రహించిన అధికారులు ఇదివరకే మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు చెబుతున్నారు. 20కిలోమీటర్ల మేరకు డీ-27లో పేరుకున్న మట్టి, పిచ్చి మొక్కలను తొలగించేందుకు, పలుచోట్ల గండ్లను పూడ్చేందుకు, దెబ్బతిన్న తూముల నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రభుత్వానికి ఇదివరకే ప్రతిపాదనలు పంపినట్లు నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. డీ-28 కెనాల్‌కు సింగపూర్ వద్ద 1.65 కిలోమీటర్ల మేరకు దెబ్బతిన్న యూటీ నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం నుంచి రూ.35లక్షలు మంజూరైనట్లు అధికారులు చెబుతున్నారు. ఈ యూటీ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించి యాసంగి పంటకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు మంజూరు అయితే రానున్న వానకాలం పంటలోపు రెండు కాలువలకు శాశ్వత మరమ్మతులు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి

• నంది రామయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్)



డీ-27, 28 కాలువలకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి. కాలువల్లో మట్టి పేరుకుపోయింది. గండ్లతో నీరంతా వృథా పోతోంది. పరిస్థితి ఇలాగే ఉంటే యాసంగి పంట సాగుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అధికారులు స్పందించి పంట కాలువలను రెండో పంటకు సిద్ధం చేయాలి.

యాసంగిలోపే మరమ్మతులు పూర్తి చేస్తాం

• నవీన్, నీటి పారుదల శాఖ ఏఈఈ, ఖానాపూర్



ప్రస్తుతం డీ-28 కెనాల్‌కు సింగాపూర్ వద్ద యూటీ నిర్మాణం కోసం రూ.35లక్షలు మంజూరయ్యాయి. డీ-27 కెనాల్‌లో 20 కిలోమీటర్ల మేరకు పేరుకున్న మట్టిని తొలగిస్తాం. గండ్లను పూడ్చేందుకు, తూముల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు రాగానే ఆ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన చేపడతాం.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్‌చైన్‌గేట్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనపై సోమవారం నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసీడీఎస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో బాల్యవివాహాల అనర్థాలు, నిర్మూలన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 14వన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. 18న గ్రామాల్లో ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తారని, 20 నుంచి డివిజన్ల వారీగా వివాహ ఆహ్వాన పత్రికల ప్రింటింగ్ ప్రెస్, డీజే యజమానులు, పూజారులు, పాస్టర్లు, ఖాజీలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబరు 1 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, బాల్యవివాహాలను అరికట్టేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కుభీర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బ్రహ్మేశ్వర తండా గ్రామానికి చెందిన జాదవ్ సకరం మహారాజు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. జాదవ్ సకరం మహారాజు మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

అడెల్లి పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న లక్కడి జగన్మోహన్‌రెడ్డి

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సారంగాపూర్ మండలంలోని అడెల్లి పోచమ్మ ఆలయంలో ఆదివారం ప్రముఖ కాంట్రాక్టర్ లక్కడి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కావడంతో ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆయనవెంట లక్కడి జైపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

గుంతలను పూడ్చిన పోలీసులు



జేసీబీతో గుంతల్లో మొరం వేయిస్తున్న పోలీసులు

మామడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సాంగ్వి ఎక్స్ రోడ్ ప్రాంతంలో రోడ్డులో గుంతలు ఏర్పడిన గుంతలను పోలీసులు పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించిన మామడ పోలీసులు స్పందించారు. ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాల మేరకు రోడ్డుపై ఏర్పడిన గుంతలను తాత్కాలికంగా పూడ్చేందుకు మొరం, మట్టి వేయించి చర్యలు చేపట్టారు. ప్రజలు ఏ సమస్య వచ్చిన పోలీసులను ఆశ్రయించాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు వాహన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎండీ పర్వేజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్ల పరిమితిని పెంచాలి

- బీఆర్‌ఎస్ ముథోల్ సమన్వయ కమిటీ ప్రతినిధి విలాస్ గాదేవార్

భైంసా, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సీసీఐ కేంద్రాలలో పత్తి కొనుగోళ్ల పరిమితిని ఎకరానికి ఏడు క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్లకు పెంచేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని బీఆర్‌ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి విలాస్ గాదేవార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్కువ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో కొనుగోళ్లు నత్తనడకన కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పత్తి కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేసేందుకు ఎల్1, ఎల్2, ఎల్3 మిల్లులలో కేంద్రాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తేమశాతం నిబంధనల్లో సడలింపులు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. 20శాతం తేమతో కూడిన పత్తిని సైతం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కిసాన్ కపాస్ యాప్‌లో స్లాట్ బుకింగ్ విషయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతికూల పరిస్థితులతో నష్టపోతున్న రైతాంగంపై సీసీఐ తీసుకుంటున్న నిర్ణయాలు గోరుచుట్టూ రోకలిపోటూ అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు. భారీవర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

గొల్లమాడలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నర్సాపూర్(జి), నవంబరు9 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఆదివారం గొల్లమాడ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ దిగుబడులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో మాజీచైర్మన్ కుమ్మరిభాస్కర్, సీఈవో నాగభూషణ్, సెంటర్ ఇన్‌చార్జి చెన్న లక్ష్మణ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ ఆధ్వర్యంలో..

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) పర్యవేక్షణలో గొల్లమాడలో మరో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెన్న మహేష్, దీక్షిత్ పటేల్, నాకిడి నవీన్ పాల్గొని కేంద్రం సేవలను వివరించారు. సెంటర్ ఇన్‌చార్జి గొస్కుల భూమయ్య ఆధ్వర్యంలో ఈ కేంద్రం కార్యకలాపాలు నిర్వహించనుంది. రైతులు దిగుబడులను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ ప్రారంభోత్సవంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కుంటాల గజ్జలమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

గజ్జలమ్మ ఆలయంలో పూజలు

- పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు

కుంటాల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కుంటాల మండల కేంద్రంలో గల గజ్జలమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంటాలతో పాటు పలు గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై గజ్జలమ్మకు ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ధర్మ పరిరక్షణ ప్రతీఒక్కరి బాధ్యత



కుభీర్‌లో పథ సంచాలన్ చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

కుభీర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సనాతన ధర్మ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ నర్ర వెంకటి శివకుమార్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కుభీర్ మండల కేంద్రంలో పథ సంచాలన్, సార్వజనికోత్సవం నిర్వహించారు. వక్తవిభాగ్ ప్రచారక్ నర్ర వేం వెంకటశివకుమార్ మాట్లాడారు. అకండ భారత దేశ సాధన, హిందూ ధర్మపరిరక్షణ ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని అన్నారు. అనంతరం సుమారు 300 మంది గణావేశ కార్యకర్తలు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా పథ సంచాలన్ కార్యక్రమం నిర్వహించగా వాడవాడల గ్రామస్థులు రోడ్లపై పూలు చల్లుతూ వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంగ్ సంచాలక్ సాదుల కృష్ణదాస్, కార్యక్రమ ముఖ్య అతిథి రెడ్డిశెట్టి సంతోష్, నాయకులు ప్యాటలక్ష్మణ్, ఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వైద్యుడికి ఐరన్ మ్యాన్ టైటిల్

- అరుదైన ఘనత సాధించిన నరసింహారెడ్డి
- గోవాలో పోటీలు.. 64 దేశాల నుంచి 1300లకు పైగా పోటీదారులు
- 2 కిలో మీటర్ల ఈత, 21 కిలోమీటర్ల రన్నింగ్, 90 కిలోమీటర్ల సైక్లింగ్



పోటీల్లో పాల్గొన్న నిర్మల్‌కు చెందిన వైద్యుడు నరసింహారెడ్డి



జాతీయ జెండాతో నరసింహారెడ్డి

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లాకేంద్రానికి చెందిన వైద్యుడు డాక్టర్ బీఎల్.నరసింహారెడ్డి అరుదైన ఘనత సాధించారు. అంతర్జాతీయ ఐరన్ మ్యాన్ టైటిల్ పోటీల్లో ఆయన విజేతగా నిలిచారు. గోవాలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో 64 దేశాలకు చెందిన అభ్యర్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కేవలం 8గంటల్లో 70.3 మైళ్ల లక్ష్యసాధనతో నిర్వహించిన ఈ పోటీల్లో డాక్టర్ నరసింహారెడ్డి ఐరన్‌మ్యాన్ టైటిల్ సాధించి తెలంగాణ కీర్తిని నిలబెట్టారు. తెలంగాణ నుంచి 9మంది మాత్రమే ఈ పోటీల్లో పాల్గొన్నారు.

సాహసోపేతమైన లక్ష్యసాధన

డాక్టర్ నరసింహారెడ్డి నిర్మల్ సైకిల్ క్లబ్ ఏర్పాటులో కీలక పాత్రను పోషించారు. అప్పటి నుంచి సైక్లింగ్‌పై మక్కువ పెంచుకున్నారు. ఇప్పటికే పలు దేశాల్లో నిర్వహించిన పోటీల్లో ఆయన పాల్గొన్నారు. గతంలోనే 200 కిలోమీటర్ల సైకిల్ మారథాన్‌లో తన రికార్డు భద్రం చేసుకున్నారు. తాజాగా ఆదివారం గోవాలో నిర్వహించిన అంతర్జాతీయస్థాయి ఐరన్ పోటీల్లో ఆయన పాల్గొన్నారు. అరేబియా సముద్రంలో 1.9 కిలోమీటర్ల ఈతపోటీల్లో పాల్గొని టైటిల్ సొంతం చేసుకున్నారు. బలమైన అలలతో పాటు అరేబియా సముద్రంలో నిర్వహించే ఈత పోటీల్లోనే ఎక్కువమంది అభ్యర్థులు డిస్ క్వాలిఫై అవుతారని నిర్వాహకులు తెలిపారు. ఒక గంట పది నిమిషాల్లో 2 కిలోమీటర్ల ఈతతోపాటు 3.45 గంటల్లో 90 కిలోమీటర్ల సైకింగ్, 2.45 గంటల్లో 21 కిలోమీటర్ల రన్నింగ్ పోటీల్లోనూ ఆయన విజయం సాధించారు. సుమారు 6నెలలుగా నిర్మల్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో ఈత ప్రాక్టీస్ చేశానని, సైక్లింగ్, రన్నింగ్ విషయంలోనూ నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి ముందే పూర్తిచేసినట్లు డాక్టర్ నరసింహారెడ్డి వెల్లడించారు. సైక్లింగ్, రన్నింగ్ కష్టం కాలేదని, సముద్రంలో బలమైన అలలతోపాటు రూట్ మ్యాప్ విషయంలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడం సుసాధ్యం చేయడం గొప్ప అనుభూతిని ఇచ్చిందన్నారు. ఐరన్ మ్యాన్ టైటిల్ పొందడం సంతృప్తిగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఐరన్ మ్యాన్ టైటిల్ సాధించిన సందర్భంగా డాక్టర్ నరసింహారెడ్డిని నిర్మల్ వైద్యులతోపాటు స్థానిక ప్రముఖులు, జిల్లావాసులు అభినందించారు.